నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శనివారం 6 జనవరి 2024 | MEDAK | పేజీలు : 8
SATURDAY, JANUARY 6, 2024 | | PAGES




సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న కల్యాణ వేదిక గ్యాలరీలో కార్పెట్లు వేస్తున్న కార్మికులు

## హామీలన్నీ నెరవేరుస్తాం

- ప్రజల వద్దకే 'ప్రజాపాలన'
- అందోల్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- అందోల్-జోగిపేట, వట్‌పల్లిలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ
- జోగిపేట ప్రభుత్వ దవాఖానలో వసతుల పరిశీలన

సెంటర్ స్ప్రెడ్‌లో..

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం



అందోల్: జోగిపేటలో దరఖాస్తు స్వీకరిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

# మల్లన్న కల్యాణానికి రారండోయ్



కోరికలు తీర్చే కోరమీసాల కొమురవెల్లి మల్లన్న స్వామి కల్యాణానికి ఆలయ పాలకవర్గం ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నది. ఆదివారం కల్యాణం అంగరంగ వైభవంగా జరగనున్నది. కల్యాణోత్సవానికి 30వేల మందికి పైగా భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కల్యాణోత్సవానికి దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జడ్పీచైర్మన్లు హాజరుకానున్నారు. స్వామివారి క్షేత్రంలోని సీసీరోడ్లను శుభ్రం చేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం బారికేడ్లు ఏర్పాటు చేశారు. తోటబావి వద్ద నిర్మించిన శాశ్వత కల్యాణ వేదిక, ఆలయ సుందరీకరణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఉత్సవాల ఏర్పాట్లపై సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ నిత్యం పర్యవేక్షిస్తున్నారు.

*-చేర్యాల, జనవరి 5*

- రేపు కొమురవెల్లి మల్లన్న కల్యాణం
- ఏర్పాట్లలో నిమగ్నమైన పాలకవర్గం
- ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు ఆహ్వానం
- కల్యాణానికి హాజరుకానున్న 30వేల మంది భక్తులు
- పార్కింగ్ స్థలాలు ఏర్పాటు
- 125 కాటేజీలు సిద్ధం, సీసీ కెమెరాల ఏర్పాటు
- 60వేల లడ్డూ ప్రసాదాల తయారీ
- పట్టువస్త్రాలు సమర్పించనున్న మంత్రి కొండా సురేఖ

సెంటర్ స్ప్రెడ్‌లో..

## మెరిసిన సిద్దిపేట

- స్వచ్ఛ సర్వేక్షణ్ సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌లో అగ్రస్థానం
- సిద్దిపేట మున్సిపల్ కీర్తిలో మరో మైలురాయి
- సంతోషం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

8



## రైతుభరోసా ఇవ్వాలి

- యాసంగి సీజన్ ప్రారంభమైనా డబ్బులు రాలే..
- ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేయాలి
- అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తింపజేయాలి
- నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తా
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- కౌడిపల్లి, శివ్వంపేట మండలాల్లో ప్రజాపాలనను ప్రారంభించిన ఎమ్మెల్యే

8



కౌడిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

రైతుల ఖాతాల్లో రైతుభరోసా డబ్బులు వేయాలని, ఆరు గ్యారెంటీల అమలుకు ఒత్తిడి తెస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కౌడిపల్లి, శివ్వంపేట మండలాల్లోని పలు గ్రామాల్లో ఆమె ప్రజాపాలనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9న రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామన్నారని, వరికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి విస్మరించారన్నారు. *-కౌడిపల్లి/శివ్వంపేట, జనవరి 5*



కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు

## పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- మల్లన్న కల్యాణం వైభవంగా నిర్వహించాలి
- రాజకీయాలకతీతంగా ఆలయాభివృద్ధి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- కొమురవెల్లిలో ఏర్పాట్లు పరిశీలన
- క్యూలైన్లు పరిశీలించి ఈవోకు సూచనలు

సెంటర్ స్ప్రెడ్‌లో..